




# అనంత ప్రభ

తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5

బుధవారం 26 మార్చి 2025


# రూ. 16 లక్షల విలువ చేసే 18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

- ద్విచక్ర వాహనాలు సులువుగా చోరీ చేసే నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు
- ఈ ముఠాను సంయుక్తంగా పట్టుకున్న అనంతపురం సిసిఎస్, వన్ టౌన్ , 3 టౌన్ పోలీసులు
- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఈరోజు మీడియాకు వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి



అనంతపురం, మార్చి 25 (అనంతప్రభ )

ప్రస్తుతం పట్టుబడిన ఐదుగురు వేర్వేరుగా 3 ముఠాలుగా ఏర్పడి అనంతపురం, కడప జిల్లాలలో ద్విచక్ర వాహనాలు ఎత్తుకెళ్లారు. వీరు జూదం, తాగుడు, తదితర వ్యసనాలకు అలవాటుపడ్డారు. ఇందుకు సరిపడా సంపాదన లేదు. తమకున్న చెడు వ్యసనాలు తీర్చుకునేందుకు సులువుగా డబ్బు సంపాదించాలని భావించారు. దొంగతనాలు చేస్తే డబ్బు బాగా సంపాదించవచ్చని జల్సాలకు బానిసలైన వీరు వేర్వేరుగా వాహనాల చోరీలకు పాల్పడుతూ వచ్చారు.

జిల్లాలో దొంగలపై నిఘా వేయాలని ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనంతపురం సిసిఎస్, అనంతపురం వన్ టౌన్, త్రీటౌన్ సి.ఐ లు ఇస్మాయిల్, జైపాల్ రెడ్డి, రాజేంద్రనాథ్ యాదవ్, శాంతిలాల్ ... హెడ్ కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, వెంగప్ప, మక్బూల్ బాష, శ్రీధర్ మూర్తి ...కానిస్టేబుళ్లు రంజిత్, బాలకృష్ణ, షామీర్, ఎర్రిస్వామి, రమేశ్, మనోహర్, ప్రభులు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారం మేరకు అనంతపురంలోని ఎస్జెఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఈ నిందితులను అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఈ పోలీసు బృందాలను ప్రత్యేకంగా అభినందించారు

మొదటి ముఠా :

వనరస జితేంద్ర అలియాస్ సిద్దు... ఇతనొక్కడే చోరీలకు పాల్పడ్డాడు. ఇతను డ్రైవర్ వృత్తి ద్వారా జీవిస్తున్నాడు. సులువుగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశ్యంతో ద్విచక్ర వాహనాల చోరుడుగా మారాడు. ఇతనొక్కడే వెళ్లి పార్కింగ్ ప్రదేశాల్లో ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేసి ఎత్తుకెళ్తాడు. ఇలా... అనంతపురం టూటౌన్, త్రీటౌన్, రూరల్ మరియు గుత్తి పోలీసు స్టేషన్ల పరిధుల్లో 08 కేసులు ఉన్నాయి. ఇదివరకే పాల్పడిన ద్విచక్ర వాహనాల దొంగతనాలపై 02 కేసులు ఉన్నాయి.

రెండవ ముఠా : షేక్ తౌహీద్ ఏ సోనూ మరియు మైనర్ కలిసి...

షేక్ తౌహీద్ అలియాస్ సోనూ కార్పెంటర్ పని చేసేవాడు. ఇతను, ఇతని స్నేహితుడు (మైనర్ ) ఇద్దరూ కలిసి ముఠాగా ఏర్పడి బైకుల దొంగతనాలకు పాల్పడ్డారు. అనంతపురం ఒన్ టౌన్ మరియు ధర్మవరం టూటౌన్ పోలీసు స్టేషన్ల పరిధిల్లో ఇద్దరిపై చెరో 06 కేసులు ఉన్నాయి. ఈ కేసులతో పాటు మైనర్ పై పాతవి రెండు బైకు చోరీ కేసులున్నాయి. మైనర్ ను సి.డబ్ల్యు.సి ముందు హాజరు పరచనున్నారు.

మూడవ ముఠా :

నల్ల నాచప్పగారి గణేశ్, నూర్ మహమ్మద్ లు కలిసి...

ఈ ఇద్దరిలో గణేష్ బేల్దారిగా... నూర్ మహమ్మద్ బైకు మెకానిక్ లుగా జీవనం సాగిస్తున్నారు. ఇద్దరు ఒకే ఊరి కావడంతో మంచి స్నేహితులుగా ఉన్నారు. వీరిద్దరిపైన మొత్తం 06 కేసులు ఉన్నాయి. వీటిల్లో 05 కేసులు కడప జిల్లాలో... అనంతపురం ఒక కేసు నమోదయ్యాయి



నిందితుల అరెస్టు వివరాలు :

1) వనరస జితేంద్ర అలియాస్ సిద్దు, వయస్సు 40 సం., భవాని నగర్, అనంతపురం
2) షేక్ తౌహీద్ అలియాస్ సోనూ, వయస్సు 20 సం., ఇందిరా గాంధీ నగర్, అనంతపురం
3) మైనర్ ( సి.డబ్ల్యు.సి ముందు హాజరు పరుచనున్నారు)
4) నల్ల నాచప్పగారి గణేశ్, వయస్సు 22 సం., ముత్యాల చెరవు గ్రామం, కదిరి మండలం, శ్రీ సత్య సాయి జిల్లా.
5) నూర్ మహమ్మద్, వయస్సు 23 సం., ముత్యాల చెరువు గ్రామం, కదిరి మండలం, శ్రీ సత్య సాయి జిల్లా

---

## మా ప్రిన్సిపల్ పై కేసులు వద్దు సార్
## ప్రిన్సిపల్ వెంకటపతి పై పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలి

పుట్టపర్తి, మార్చి 25 (అనంతప్రభ )

మా ప్రిన్సిపాల్ పై కొందరు ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా లేనిపోని నిందలు వేసి వీడియోతో రూమర్స్ సృష్టించి అక్రమ కేసు బనాయించారని కదిరి ఎస్.కె.ఎల్.ఎన్.ఎస్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం పుట్టపర్తి పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్కేఎల్ఎన్ఎస్ అమృతవల్లి మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు తల్లిదండ్రులతో హాజరై ప్రిన్సిపాల్ వెంకటపతి పై పెట్టిన కేసును కొట్టివేయాలని పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రిన్సిపాల్ విద్యార్థులతో ఎప్పుడు తప్పుగా ప్రవర్తించలేదని తెలిపారు. హెూలీ పండుగ రోజు కూడా విద్యార్థుల కోరిక మేరకే కళాశాల నిర్వహించారని, అందులో భాగంగా విద్యార్థినీలు బలవంతం చేస్తేనె హెూలీ కార్యక్రమంలో పాల్గొన్నారని సూచించారు. ఆ సందర్భంలో ఒక విద్యార్థిని చేతులు పట్టుకొని బురద గుంటలో వేయడం జరిగిందన్నారు. ఈ దృశ్యాన్ని గుర్తుతెలియని వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టి రూమర్స్ సృష్టించారని పేర్కొన్నారు.ఒకవేళ ప్రిన్సిపల్ దురుద్దేశంతో మమ్ములను తాకి ఉంటే వెంటనే విద్యార్థినీలు గాని, తల్లిదండ్రులు



గాని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.కానీ మా ప్రిన్సిపల్ వల్ల మాకు ఎప్పుడేగాని ఎటువంటి ఇబ్బంది కూడా కలగలేదని చెప్పారు. ఒక తండ్రి కూతుర్ల లాంటి అనుబంధాన్ని కొంతమంది ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా తప్పు దారి పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి పోలీస్ ఉన్నతాధికారులు పూర్వాపరాలు విచారించి ప్రిన్సిపల్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని విద్యార్థినిలు కోరారు

## కేజీబీవీ బాలికల పాఠశాల ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోండి.
## ప్రిన్సిపల్ లీమారోస్

ఆత్మకూరు , మార్చి25 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కేజీబీవీ నందు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు కేజీబీవీ పాఠశాల నందు 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థినిలు 6 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కొరకు మిగులు సీట్లు భర్తీ కొరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో ఉత్తమ విద్యా బోధనతో అత్యుత్తమ నైపుణ్యత,అనుభవం అంకితభావం కలిగిన (మహిళ) ఉపాధ్యాయురాలు చే (లెక్చరర్లచే)

అత్యుత్తమ సాంకేతిక విద్యాబోధన మరియు ఉత్తమ ఫలితాలను సాధిస్తు క్రమశిక్షణ కు మారు పేరుగా బాలికలకు అత్యంత సురక్షిత విద్యా కేంద్రంగా అన్ని ప్రభుత్వ పథకాలతో పాటు ఉచిత విద్య వసతి సౌకర్యం మరియు అత్యంత ప్రమాణాలతో కూడిన విద్యాబోధనను అందించడం జరుగుతుంది. బిపిఎల్ విద్యార్థినిలు కేజీబీవీ ప్రవేశం కొరకు 6 తరగతి నుండి 12వ తరగతి వరకు ఆంగ్ల విద్యా బోధనతో కూడిన విద్యా కేంద్రంగా నిలుస్తున్న ఆత్మకూరు కేజీబీవీ పాఠశాల నందు 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 6, 11 తరగతులలో ప్రవేశం కొరకు 7,8,9,10,12 తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కొరకు బాలికల నుండి మార్చ్ 19-03-2025 నుండి ఏప్రిల్ 11-04-2025 వరకు https://apkgbv.apcfss.in ద్వారా ఆన్లైన్ దరఖాస్తు స్వీకరించినట్లు కేజీబీవీ ప్రిన్సిపల్ తెలియజేశారు. అనాథలు, బడి బయట పిల్లలు , బడి మానివేసిన, తల్లిదండ్రులు కోల్పోయిన ఆడపిల్లలు ,పేద ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, బిపిఎల్ బాలికలు ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్నందుకు మీసేవ కేంద్రాల ద్వారా, గ్రామ సచివాలయం ద్వారా




విద్యార్థినీల యొక్క ఆధార్ కార్డు ప్రస్తుత పాస్ ఫోటో, తల్లిదండ్రుల యొక్క ఆధార్ కార్డు అవకాశం ఉన్న విద్యార్థినిలు ఆదాయ ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ లతో దరఖాస్తు చేసుకోవాలని ఈ దరఖాస్తు హెచ్ టి టి పి ఎస్://ఏపీ కేజీబీవీ. ఏపీసి ఎఫ్ ఎస్ ఎస్. ఇన్/ సైట్ ద్వారా పొందగలరని ఎంపికైన విద్యార్థినీలకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చని ఏదైనా సమస్య సందేహాలకు 7075159996,7075039990 నంబర్లను సంప్రదించాలని కోరారు. సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు ఆత్మకూరు కేజీబీవీ పాఠశాల నందు ప్రవేశం కొరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ లీమరోస్ తెలియజేశారు

## ఆ హత్యాయత్నం వెనుక ప్రకాష్ రెడ్డి పాత్ర ఉంది
## మాజీ సర్పంచ్ పై దాడిపై ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన

అనంతపురం, మార్చి 25 (అనంతప్రభ )

అనంతపురం నగర సమీపంలో మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నం వెనుక.. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హస్తం ఉండొచ్చని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రుద్రంపేట సమీపంలోని మదర్ థెరిస్సా కాలనీలో గాండ్లపర్తి కొత్తపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పై సోమవారం మధ్యాహ్నం హత్యాయత్నం జరిగింది. బాధితుడు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా.. ఎమ్మెల్యే పరిటాల సునీత అతన్ని పరామర్శించారు. దాడి వెనుక ఉన్న ఉద్దేశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి మోహన్ రెడ్డి తమ పార్టీలోకి వచ్చారని.. దానిని మనసులో పెట్టుకుని దాడి చేసినట్లు తెలుస్తోందని సునీత అన్నారు. ఒక భూమి వ్యవహారంలో సుధాకర్ రెడ్డి, దివాకర్ రెడ్డిలు దౌర్జన్యంగా వ్యవహరిస్తుండగా.. బాధితుల పక్షాన



మోహన్ రెడ్డి నిలబడ్డారన్నారు. అప్పుడే నిన్ను చంపేస్తామంటూ వైసీపీ నాయకులు అన్నట్లు బాధితుడు చెప్పాడన్నారు. ఈ దాడి వెనుక గాండ్లపర్తి కొత్తపల్లి సర్పంచ్ భర్త కృష్ణారెడ్డి ఉన్నట్లు తెలుస్తోందన్నారు. అయితే ప్రకాష్ రెడ్డి అండ లేకుండా ఇది జరిగే అవకాశం లేదని.. ఎమ్మెల్యే సునీత అన్నారు. మేము కూడా ప్రతి దాడులతోనే సమాధానం చెప్పవచ్చని కానీ.. అది మంచి పద్ధతి కాదని మౌనంగా ఉంటున్నట్లు చెప్పారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అప్పుడే ఇలాంటివి పునరావృతం కాకుండా ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు.

## భయాందోళనలకు గురి కావొద్దు
## పదవ పరీక్షల పై విద్యార్థులకు అవగాహన కల్పన...ఐసా నాయకులు

ఉరవకొండ , మార్చి 25 (అనంతప్రభ )

ఉరవకొండ పట్టణంలో ఉన్న స్పందన కోచింగ్ సెంటర్లు మంగళవారం సాయంత్రం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) ఉరవకొండ మండల అధ్యక్షులు ఎర్రి స్వామి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎర్రి స్వామి మాట్లాడుతూ..... పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న ఏ విద్యార్థి కూడా మనసులో ఎటువంటి భయం లేకుండా నిర్భయంగా విద్యార్థులు పరీక్షలు రాయాలని అదేవిధంగా ఫలితాలు వచ్చిన తర్వాత విద్యార్థి పైన ఫెయిల్ అయితే ఆ విద్యార్థి మనస్థాపానికి గురై ఏవైనా అఘాయిత్యాలకు పాల్పడకూడదు అని ఒక్కసారి ఫెయిల్ అయినంత మాత్రాన జీవితంలో



ఫెయిల్ కాదు మరి మరి పరీక్షలు రాసుకోవడానికి చక్కని అనుకూలాలు ఉన్నాయని ప్రతి ఒక్కరి జీవితం చాలా విలువైనది అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసా మండల నాయకులు వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

AP 4PG 26 03 2025 WEDNESDAY qxp_Layout 1 26-03-2025 05:38 AM Page 2



## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన శ్రీ వివేకానంద హైస్కూల్ విద్యార్థిని



యాడికి, మార్చి 25 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థిని జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ రంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ మా పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న వక్కాకుల సౌమ్య జవహర్ నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షల్లో మంచి ప్రతిభ కనపరిచినట్లు తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్షలో ఎంపికైన విద్యార్థిని సౌమ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. శైలజ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ప్రతి పోటీ పరీక్షల్లో పాల్గొని మంచి ర్యాంకు సాధించి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు, కృషి ఉంటే ఫలితం తప్పక వస్తుందని విద్యార్థులకు సూచించారు

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



యాడికి, మార్చి 25 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని కొండ కింద వీధికి చెందిన బలరాముడు (35) అనే వ్యక్తి మండల కేంద్రంలోని కుంటలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇంటి నిర్మాణ పనులు చేసుకునే బలరాముడుకు మద్యం తాగే అలవాటు ఉందని,ఇతనికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు






## ఉచిత గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ శ్రీనివాసులు




కూడేరు, మార్చి25 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని మంగళవారం రోజున పశు వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ గాలికుంటు నివారణకు టీకాలు ఒకటే మార్గమని డాక్టర్ శ్రీనివాసులు తెలియజేశారు. పశువులకు గాలికుంటు వ్యాధి సోగినప్పుడు తీవ్రమైన జ్వరం మరియు నీరసం కొద్దిపాటి ఎండకే పశువులు ఇబ్బంది పడడం చూడి పశువులలో చూడి కట్టకపోవడం ఎద్దులలో పని సామర్థ్యం తగ్గిపోవడం లాంటి లక్షణాల పశువులలో బహిర్గితమవుతుంటాయి. పశువులలో ఈ గాలికుంటు వ్యాధి సోకడం వలన పాల ఉత్పత్తి పని సామర్థ్యం ఘనంగా తగ్గిపోవడం జరుగుతుంది. తద్వారా రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది. అదేవిధంగా పాలు తాగే దూడలలో మరణాల సంభవిస్తూ ఉంటాయిని వీటన్నిటిని నివారించాలంటే గాలికుంటు వ్యాధికి నివారణ టీకాలు ఒకటే మార్గమని నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు టీకాలు వేయించుకోవాలని గాలికుంటు నివారణకై ప్రభుత్వం 1-3-2025 నుండి 03-03-2025 వరకు గాలికుంటు టీకాలను వేయడం జరుగుతుందని డాక్టర్ శ్రీనివాసులు తెలియజేశా

## నూతన రథం నిర్మాణం కొరకు 70 వేల 120 రూపాయలు విరాళం



కూడేరు, మార్చి25 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణం కొరకు స్వర్గీయ బోయ దాసరి లక్ష్మీదేవి, భర్త దాసరి దాసన్న, వీరి కుమారులు అయిన దాసరి ఓబయ్య (లేట్), దాసరి నరసింహులు, దాసరి నారాయణ, దాసరి రామంజి, దాసరి శ్రీరాములు, దాసరి వెంకటేశులు వీరు తల్లిదండ్రులు జ్ఞాపకార్థం శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథమునకు విరాళాలు అందజేశారు,ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతులను ఆలయ అర్చకుడు మహేష్ స్వామి కార్యనిర్వాహకులు విరాళాలు అందజేసిన దాతలనుఘనంగాసన్మానించారు, ఈకార్యక్రమంలో నూతన రథం కార్యనిర్వాహకులు కుమ్మర ఓబలప్ప, తోపుదుర్తి రామాంజనేయులు,అంకె సంగప్ప, ఎడమల ఈశ్వరయ్య, బోయ రామ్మూర్తి , కుమ్మర వెంకట రాముడు, మల్లికార్జున, చిన్న వీరప్ప, దాసరి శ్రీరాములు, అంకె రమేష్, హెూటల్ రాము తదితరులు పాల్గొనగా భక్తాదులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు.

## రైతులు వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేసుకోండి



కూడేరు, మార్చి 25 (అనంతప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని అనంత గ్రామీణ బ్యాంక్ కూడేరు శాఖ,వ్యవసాయ రుణాలురైతులు క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకోవాలని అనంత గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవికుమార్ మంగళవారంపత్రికప్రకటనవిడుదల చేశారు. ఏప్రిల్ 1వ తేదీన అంతర గంగా, నాల్గవ తేదీ అరవకూరు,7,8 తేదీలలో ఇప్పేరు,10,11 కదరకుంట,15,16కమ్మూరు, 17,18,19, కరుట్లపల్లి, 21, 22,23కూడేరు, 24 నుండి 28. వరకుముద్దలాపురం,29, 30 తేదీలలో, పి నాగిరెడ్డిపల్లి,మే నెల 2,3 తేదీలలో, సింగంపల్లి, మే 5 వ ఆయా గ్రామాల రైతులు ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాలకు కేటాయించిన తేదీలలో రెన్యూవల్ తప్పకుండా చేసుకోవలయునని రైతులకు సూచించారు, రైతులు రెన్యువల్ చేసుకోవడానికి వచ్చే వారు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, లేటెస్ట్ వన్ బి అడంగల్, భూమిపాసు బుక్కు, వెంట తీసుకుని రావలెను అని రైతులను కోరారు.

## సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణము కొరకు 25,116రూపాయలు విరాళం అందుచేత...



కూడేరు, మార్చి 25 (అనంతప్రభ)

కూడేరు స్థానిక మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం నూతన రథం నిర్మాణం కొరకు ఏమినేని పుల్లయ్య నాయుడు జ్ఞాపకార్థం వీరి కుమార్తె,ఏమి నేని శ్యామల మంగళవారం నూతన రథం నిర్వాహకులకు పెద్దలకు 25,116 రూపాయలు విరాళం అందజేశారు,

ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతలను రథం నిర్వాహకులైన పెద్దలు ఆలయ అర్చకుడు మహేష్ స్వామి వారిని శాలువాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నూతన రథం కార్యనిర్వాహకులు అంకేసంగప్ప, తోపుదుర్తి రామచంద్రప్ప, మల్లికార్జున నాయుడు, చిన్న వీరప్ప, కుమార్ గౌడ్, చింతల నాయుడు,తదితరులుపాల్గొన్నార

## గొట్కూరు వద్ద రోడ్డు ప్రమాదం.. బైకును ఢీ కొట్టిన కారు,వ్యక్తి మృతి



కూడేరు, మార్చి 25 (అనంతప్రభ )

కూడేరు మండల పరిధిలోని అనంతపురం బళ్ళారి జాతీయ రహదారిగోటుకూరు గ్రామం దగ్గర అనంతపురం నుండి రాకెట్ల గ్రామానికి చెందిన మదమంచి రఘు అనంతపురం నుండి గ్రామానికి బైక్ లో ప్రయాణిస్తుండగా గో టుకూరు గ్రామం సమీపంలోని గుర-్తుతెలియని కారు వేగముగా ఢీకొనడంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందినట్లు రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు పోలీసులు సమాచారం తెలియజేశారు, బైకును ఢీ కొట్టిన కారు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.









## కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

గుడ్డు సులభంగా పొందగలిగే ఆహారం ఇది మీ జుట్టు సమస్యను అధిగమించడానికి మంచి పరిష్కారం. జుట్టుకు కోడిగుడ్డు రాసుకోవడం వల్ల జుట్టు రాలిపోకుండా నిరోధించడమే కాకుండా మీ జుట్టుకి కావసిన అనేక పోషక విలువలు అందిస్తుంది. ముఖ్యంగా పోషకాలు, బయోటిన్ మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లు కోడి గుడ్డు లో లభిస్తాయి ఇవి మీ జుట్టును మూలాల నుండి బలోపేతం చేసి కొత్త జుట్టును పరగడానికి సహాయపడుతుంది మరుయు జుట్టును ఒత్తుగా చేస్తుంది.

కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు

కొన్నిసార్లు జుట్టు మధ్యలో విరిగిపోతుంది తెగిపోతూ ఉంటుంది. ఈ కారణంగా జుట్టు పెరగడం ఆగిపోతుంది. ఈ పరిస్థితిలో కోడి గుడ్డు లో ఉండే పచ్చసొన జుట్టుని దృఢంగా చేయడానికి సమర్థవంతంగా పనిచేస్తుంది ఎందుకంటే గుడ్డు పచ్చసొనలో ఉన్న లుటిన్ జుట్టును దృడంగా చేసి జుట్టు తెగిపోకుండా కాపాడుతుంది.

జుట్టు ప్రకసవంతగా చెస్తుంది

జుట్టు పెద్దదిగా దట్టంగా మరియు బలంగా ఉంటే సరిపోదు జుట్టు ఒత్తుగా దృఢంగా ఉండటంతోపాటు జుట్టు తేమగా ప్రకాశవంతంగా కలిగి ఉండటం కూడా అవసరం. జుట్టులో మెరిసే కారణంగా జుట్టు ఆకర్షణగా అందంగా కనిపిస్తుంది. దీని కోసం మీరు తరచూ బ్యూటీ పార్లర్ లేదా సెలూన్‌కి వెళ్లి వివిధ ఉత్పత్తులకు డబ్బు ఖర్చు చేస్తారు కానీ దాని ప్రభావం కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. అదే సమయంలో జుట్టుకి రసాయనాలు వాడడం ద్వారా జుట్టు సహజ ప్రకాశాన్ని కోల్పోతుంది. ఈ సందర్భంలో జుట్టుకి కోడిగుడ్డు రాసుకోవడం వల్ల ఈ సమస్యను సహజంగానే చాలావరకు పరిష్కరించుకోవచ్చు. కోడి గుడ్డు తెల్ల సోనలో ఉండే ప్రోటీన్ మీ జుట్టును పోషించి ఆరోగ్యకరమైన షైన్‌ని ఇస్తుంది.

జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

జుట్టుకు 70 శాతం ప్రోటీన్ అవసరమని . ఈ సందర్భంలో గుడ్లలోని ప్రోటీన్ మీ జుట్టుకు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తుంది. ఇది మీ జుట్టు నిర్మాణంలో దెబ్బతిన్న కెరాటిన్ నయం చేసి జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

గుడ్డు తెల సోన



కోడి గుడ్డు లో ఉన్న తెల్ల సోనలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో నియాసిన్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, పొటాషియం మరియు సోడియం వంటి ఖనిజాలు ఉంటాయి ఇవి జుట్టు పెరగడానికి సహాయపడతాయి. జిడ్డుగల జుట్టు ఉన్నవారు కోడి గుడ్డు లో ఉన్న తెల్లసొన మాత్రమే వాడాలి ఎందుకంటే ఇది మీ జుట్టు చర్మంపై ఉండే జిడ్డు ఉత్పత్తిని నియంత్రించడానికి సహాయపడుతుంది.

గుడ్డు-పచ్చసొన

గుడ్డు పచ్చసొన కూడా ప్రోటీన్ అధికంగా ఉంటుంది (తెలుపు కంటే తక్కువ). బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు ఫోలిక్ ఆమ్లం యొక్క గొప్ప మూలం. గుడ్డు పచ్చసొనలో ఉన్న కొవ్వు జుట్టును బాగా కండిషన్ చేస్తుంది. పొడి మరియు ఎక్కువ తేమ లేని జుట్టు ఉన్నవారు కోడిగుడ్డు పచ్చసొన వాడాలి.

మొత్తం గుడ్డు

పచ్చసొన మరియు తెల్లసొనలో రెండూ ప్రోటీన్ యొక్క మంచి మూలం అయినప్పటికీ, గుడ్డు తెలుపు మరింత పోషకమైనది. మీరు మొత్తం గుడ్లను ఉపయోగిస్తే, మీరు పచ్చసొన మరియు గుడ్డు యొక్క రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. సాధారణ మరియు మిశ్రమ జుట్టు ఉన్న మహిళలకు మొత్తం గుడ్ల వాడితే మంచిది.

## మొఘల్ చక్రవర్తులకు ఎండు అల్లం అంటే ఎందుకంత ప్రేమ?

ఎండు అల్లాన్ని మొఘల్ చక్రవర్తులు సొంత్ లేదా సోంత్ అని పిలుస్తారు. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లోని ప్రజలు దీన్ని అలానే పిలుస్తారు. భారతీయ సుగంధ ద్రవ్యాల్లో ఇది కూడా ఒకటి. మొఘలులకు ఎండు అల్లం అంటే ఎంతో ఇష్టం. వండిన ప్రతి వంటకంలోనూ దీన్ని వేసి వండాల్సిందే. ఇది చైనాలో పుట్టిందని చెబుతారు, కానీ కొంతమంది దీని పుట్టిల్లు భారత దేశమే అంటారు. ఎండు అల్లం వాడడం అనేది ఐదు వేల సంవత్సరాల నుంచి ప్రారంభమైందని చరిత్రకారులు చెబుతారు. క్రీస్తుపూర్వం ఏడు - ఎనిమిది శతాబ్దాలలో రచించిన ఆయుర్వేద గ్రంథం 'చరక సంహితం'లో 'హరిద్వర్గ' అధ్యాయంలో ఈ సోంత్ ప్రస్తావన ఉంది. చైనా నుండి భారతదేశానికి వచ్చిన బౌద్ధ సన్యాసి షాహియాన్ తన పుస్తకంలో కూడా అల్లం గురించి వివరిస్తూ చైనా, భారత దేశంలో దాని సాగు గురించి రచించాడు. ఈ రెండు దేశాల వల్లే అల్లం ప్రపంచ దేశాలన్నింటికీ వ్యాప్తి చెందింది. ఇప్పుడు భారతదేశం అల్లం ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. అమెరికా, సౌదీ అరేబియా వంటి దేశాలకు మన దేశం నుంచే ఎగుమతి అవుతోంది అల్లం.మొఘల్ చక్రవర్తులు మన దేశాన్ని పరిపాలించిన కాలంలో అక్బర్ చక్రవర్తి ఆగ్రాలో అల్లాన్ని అధికంగా పండించేలా చేశారు. అలాగే అక్కడి నుంచి లాహోర్‌కు కూడా రవాణా చేసేవారు. ఎండు అల్లానికి పెద్ద మార్కెట్ అప్పట్లో లాహోర్లో ఉండేదని చెబుతారు.

### ఆయుర్వేదంలో ముఖ్య పాత్ర

ఆయుర్వేదంలో పొడి అల్లానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీన్ని చాలా ఔషధాలలో ఉపయోగిస్తారు. పొడి రూపంలో, కషాయం రూపంలో, మాత్రల రూపంలో, లేహ్యం రూపంలో కొన్ని సంవత్సరాలుగా ఆయుర్వేదంలో దీన్ని ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేద గ్రంథం చెబుతున్న ప్రకారం ఎండు అల్లం పొడి గుండెకు మేలు చేస్తుంది. రక్తస్రావాన్ని నివారిస్తుంది. క్యాన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తుంది. ఆహారంపై ఆసక్తి కలిగేలా చేస్తుంది. అందుకే ఎండు అల్లాన్ని రోజూ ఉపయోగించమని సూచిస్తుంది ఆయుర్వేదం.